بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ     نَحْمَدُهٗ وَنُصَلّی عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ     وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Huzur-e-Anwar 27.02.2015 (Telugu)**

**ఈ సంఘటనలను విని కేవలం ఆనందించకూడదు, వాటిని ఆచరించవలెను కూడ. క్షమించు, మన్నించు వైపు చాలా శ్రద్ధ అవసరము గలదు.**

**ఆకాశము నుండి అల్లాహ్ మక్కా, మదీనాను రక్షించుచున్నాడని మేము భావింతుము, వంకర చూపుతో ఒక్క సారి మక్కా వైపు చూసినా అతన్ని అల్లాహ్ అంధుడిగా చేయునని మేము విశ్వసింతుము. మానవులతో ఎప్పుడైనా అల్లాహ్ ఈ పనిని తీసుకొన్నచో ఆ వంకర చూపుచూచిన వాడి నేత్రమును పగులగొట్టుటకు ముందుకు వెళ్లే హస్తములలో అల్లాహ్ కృపానుసారము అన్నింటికంటే ముందు మా హస్తములుండును.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 27.02.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో  ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చాలా మంచి సంబంధమున్న మీర్ హుసాముద్దీన్ గారి ఒక సంఘటనను వారి పెద్ద కుమారుడు మీర్ హామిద్ షాహ్ కుమారుని నికాహ్ సమయమున హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లు ప్రస్తావించిరి.  హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సమావేశములో మీర్ హామిద్ షాహ్ ప్రస్తావన రాగా వారు చాలా సాధారణ స్వభావము గలవారని వారనిరి. అల్లాహ్ ఇటువంటి వారినే ఇష్టపడును. హకీమ్ హుసాముద్దీన్ గారితో మంచి సంబంధములుండెను. ఈ ఉదాహరణతో వారి ప్రత్యేకత తెలియును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ప్రకటన తర్వాత ఒక సారి సియాల్కోట్ వెళ్లిరి. వారు వచ్చినందున హకీమ్ హుసాముద్దీన్ గారికి చాలా సంతోషము కలిగెను. ఒక గృహములో వారి నివాసమునకు ఏర్పాట్లు చేసిరి. వారు బస చేసిన గృహమునకు సరియైన కంటె గోడ లేదని వారికి తెలిసినప్పుడు సియాల్కోట్ నుండి తిరుగు ప్రయాణమునకు వారు సంకల్పించిరి. కంటె గోడ లేని గృహపు పై కప్పుపై నిద్రించకూడదని హదీసులో కూడ గలదు. అప్పుడు వేసవి కాలమైనందున వేసవి రోజులలో ప్రజలు ఇంటి పై కప్పుపై నిద్రించేవారు. అప్పుడు పంకాలు యుండేవి కావు. ఈ గృహమునకు కంటె గోడ లేదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చూచి ఈ గృహము సరిగా లేదని అనిరి. కనుక వారు తిరుగు ప్రయాణమునకు సంకల్పించిరి. కాని హకీమ్ హుసాముద్దీన్ గారికి తెలియగానే ఎలా తిరిగి పోతారని వారనిరి. స్త్రీల ద్వారము వద్దకు వచ్చి హకీమ్ హుసాముద్దీన్ గారు సమావేశమగుటకు

వచ్చినారని తెలిపిరి. ఈ గృహము సరిగా లేనందున మీరు తిరుగు ప్రయాణమునకు సంకల్పించిరని తెలిసినది. మొత్తం పట్టణములో ఏ గృహము మీకిష్టమో అందులో ఏర్పాటు చేయుదును. వెంటనే తిరిగి పోవుటకు, ప్రజలలో నేను అవమానము పాలగుటకు మీరిక్కడికి వచ్చిరా ? ఈ విషయమును వారెంత గట్టిగా, మంచి పద్ధతిలో తెలిపిరనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పూర్తిగా మౌనము వహించి సరే, మేము వెళ్లమని అనిరి.

మరో సంఘటనను ఇట్లు తెలిపిరి. ఒక వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వచ్చి, ఇట్లనెను. నేను మీ గట్టి అభిమానిని. కాని మీతో చాలా పెద్ద పొరపాటు జరిగినది. అది మీకు తెలుసా? మరల అతడే ఇట్లనెను. ఉలమాలు ఏ విషయమును అంగీకరించరు. ఎందుకనగా నమ్మినచో మాకు అవమానము జరుగునని వారు భావింతురు. అనగా ఉలమాలు విషయమును అంగీకరించరు. ఉలమా లేదా మౌల్వీలతో ఒప్పించే పద్ధతి ఏమనగా వారితోనే పలుకించవలెను. ఆ పద్ధతి అతడిట్లు తెలిపెను. మీకు మసీహ్ మరణ సమస్య తెలిసినప్పుడు గొప్ప గొప్ప ఉలమాలను పిలిచి. విందు ఏర్పాటు చేసి, ఒక సమావేశము జరిపి ఇట్లు తెలుపవలసి యుండెను. మసీహ్ బ్రతికున్నాడను విషయముతో క్రైస్తవులకు చాలా సహాయము లభించుచున్నది. వారు విమర్శించి ఇస్లాంకు నష్టము కలిగించుచున్నారు. వారిట్లంటారు. మీ సందేశహరుడు మరిణించినాడు. మా మత స్థాపకుడు ఆకాశములో యున్నాడు. కనుక అతడే గొప్ప, అతడే దేవుడు. దీనికి ఏ సమాధానము ఇవ్వవచ్చును. అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉలమాలను సమావేశపరచి దీనికి ఏ సమాధానము ఇవ్వవలెనో అడగవలెను. మరల అతడనెను. మీరే చెప్పండని అప్పుడు ఉలమాలందురు. అప్పుడు మీరట్లందురు. మీ అభిప్రాయమే సరియైనదిగా యుండును. కాని నా ప్రతిపాదన ఇట్ల గలదు. అప్పుడు మీరు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనవలెను. నా దృష్టిలో ఫలానా సూక్తితో మసీహ్ మరణమును నిరూపించవచ్చును. వెంటనే ఇది సరియైనదేనని ఉలమాలందురు. బిస్మిల్లాహ్ అని మీరు ప్రకటింతురు. మేము సహకరించుటకు సిద్ధముగా యున్నాము. ఇదే విధముగా హదీసులో మసీహ్ ద్వితీయ అవతరణ విషయము గలదు అను విషయము ప్రవేశపెట్టబడును. కాని మసీహ్ మృతి చెందినప్పుడు దీని భావము ఎట్లుండును. అప్పుడు ఒక విద్యావంతుడు ఇట్లనును. మీరే మసీహ్. ఉలమాలందరు మిమ్ములను ధృవీకరించినారు. ఇది విని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నా ప్రకటన మానవ ఆలోచన అయినచో నిస్సందేహముగా అటులనే జరిగేది. కాని ఇది దైవాదేశము ప్రకారము జరిగెను. దేవుడు ఎట్లు సూచించెనో అటులనే నేను చేసినాను.

అగ్ని నుండి మమ్ము భయపెట్టకుము, అగిన్న మా బానిసయే కాదు, మా బానిసల బానిస అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక దైవవాణి గలదు. హజ్రత్ మస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. నాకు గుర్తున్నది. 1903లో ఒక వ్యక్తి ఇస్లాంను వీడి ఆరియా అయ్యెను. తన పేరు ధరమ్ పాల్ అని పెట్టుకొనెను. “తర్కె ఇస్లాం” అను పుస్తకము వ్రాసెను. హజ్రత్ ఖలీఫా అవ్వల్ (రజి) దాని సమాధానము “నూరుద్దీన్” అను నామముతో వ్రాసిరి. అది ముద్రించబడెను. ఈ పుస్తకము ప్రతి రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వినిపించబడేది. హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం కొరకు

అగ్ని చల్లార్చబడినప్పుడు ఇతరుల కొరకు ఎందుకు చల్లార్చబడదని ధరమ్ పాల్ విమర్శించెను. ఇక్కడ అగ్ని అనగా బాహ్య అగ్ని కాదు, వ్యతిరేకత అగ్ని అని హజ్రత్ ఖలీఫా అవ్వల్ సమాధానము వ్రాసిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇటువంటి భావమెందుకు. అల్లాహ్ నన్ను ఇబ్రాహీమ్ అని సంబోధించెను. హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) కొరకు అగ్ని చల్లార్చబడిన విషయము ప్రజలకు తెలియనిచో నన్ను అగ్నిలో పడవేసి, నేను ఆ అగ్ని నుండి సురక్షితముగా బయటపడుదునా లేదా అని చూడవచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఆదేశము వలన హజ్రత్ ఖలీఫా అవ్వల్ ఇదే విషయమును వ్రాసిరి. మీరు మా ఇమామ్‌ను అగ్నిలో పడవేసి చూడుము. హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) ను సురక్షితముగా వుంచినట్లు అల్లాహ్ తన వాగ్దానము ప్రకారము వారిని అగ్ని నుండి రక్షించును.

మహిమల గురించి సందేశహరుల అభిప్రాయమును సరియైనదిగా భావించవలెను. ఎందుకనగా వాటిని వారు చూచియుందురు. అల్లాహ్‌తో అర్థ, అర్థ గంట వరకు మాట్లాడి, సందేహములడిగి సామాధానము పొందు వ్యక్తి విషయములను ప్రత్యేకులు కూడ అర్థము చేసుకోలేరు. స్వప్నము కూడ చూడని ప్రజలు ఎలా అర్థము చేసుకొందురు. ఒక్కటి రెండు కంటే ఎక్కువ చూడరు, ఎక్కువ చూచినను అల్లాహ్ వైపు నుండా లేక మానసిక ఆలోచనా అను సందేహముండును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉదాహరణ ఇచ్చుచు ఇట్లనిరి. ఇటు మేము నిద్రించుటకు దిండుపై తల పెట్టగానే పగలు మీరు చాలా దూషించబడితిరి. అనగా రోజంతా మీరు దూషించబడినారు. మేము మీ వెంట యున్నాము, కనుక చింతించకుము. దిండుపై తల పెట్టినప్పటి నుండి నిద్ర లేచే వరకు అల్లాహ్ ఇటులనే సంతృప్తి కలిగించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. కొన్ని సార్లు రాత్రంతా انی مع الرسول أقوم అనగా నిశ్చయముగా నేను ప్రవక్త వెంట నిలిచి యున్నానని దైవవాణి అందును. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. కాని ఇతరులు ఈ విషయములను అర్థము చేసుకోలేరు. అల్లాహ్ సజ్జనులు, సత్కార్యులు కొంత మేరకు అర్థము చేసుకొందురు, కాని సందేశహరుడు అర్థము చేసుకున్నంత చేసుకోలేరు. సందేశహరుని విషయమే వేరు, సాటిలేని విధముగా అల్లాహ్ వారితో సంభాషించును.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) తన గురించి ఇట్లనిరి. నా స్వప్నములు, దైవవాణీలు ఇప్పటి వరకు వెయ్యి వరకు చేరవచ్చును. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఒక రాత్రి అయిన దైవవాణీలకు సమానము కాదివి. వారికి రాత్రంతా انی مع الرسول أقوم దైవవాణి అందినది. మన పెద్దలను మనము గౌరవించవలెను. కాని వారిని సందేశహరులతో పోల్చి అనవసరముగా వారిని అవమానించు వారమగుదుము. ఖలీఫా అవ్వల్ అయినను, నేనైనను లేదా వేరే ఖలీఫా అయినను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి కాని ఫలానా ఖలీఫా ఇట్లనిరని అన్నప్పుడు అది పొరపాటగును. తెలియక అన్నచో అది ధృవీకరణ పత్రము కాదు. ధృవీకరణ పత్రము, అవగాహన లేనందున అన్నచో సరే. కాని తెలిసి అన్నచో ఖలీఫాను తన విధేయాతార్థునికి ఎదురుగా నిలిపినట్లు అగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విశ్లేషణకు విరుద్ధముగా ఖలీఫాలు ఏదేని విశ్లేషణ చేసినచో తెలుపవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పంక్తితో చేయబడిన విశ్లేషణ కూడ చేయవచ్చునని ఖలీఫా భావించినచో దానినే సరియైనదిగా

భావించబడును. లేనిచో దానిని సరిదిద్దుకొనును. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి, ఖలీఫా ఇట్లనెను అని భావించుట పొరపాటు. వైరుధ్యము ఏమియును వుండదు. అవగాహన వుండకపోవచ్చును.

సూర్య, చంద్ర గ్రహణము గురించి వారిట్లనిరి. ఇది చాలా ప్రఖ్యాత సంఘటన. బహుశా గుజరాత్ నివాసి అయిన ఒక మౌల్వీ సదా ఇట్లనేది. మిర్జా గారి ప్రకటనతో మోసపోకూడదు. మహ్దీ చిహ్నాములలో ఒకటి ఏమనగా ఆ కాలములో సూర్య, చంద్ర గ్రహణము రమజాన్‌లో సంభవించునని హదీసులలో వ్రాసియున్నది. ఈ భవిష్యవాణి పూర్తి కానంత వరకు, రమజాన్‌లో సూర్య, చంద్ర గ్రహణము సంభవించనంత వరకు వారి ప్రకటనను సత్యమైనదిగా భావించకూడదు. దైవికముగా ఆ మౌల్వీ ఇంకా బ్రతికి యుండగానే సూర్య, చంద్ర గ్రహణ భవిష్యవాణి పూర్తి అయినది. ఆ మౌల్వీ పొరుగున ఒక అహ్మదీ నివాసముండేవారు. సూర్య చంద్ర గ్రహణము సంభవించగానే ఆ మౌల్వీ తన ఇంటి పైకప్పుపై అందోళనతో అటు ఇటు తిరుగుచు ఇట్లనుచుండెను. “ఇప్పుడు ప్రజలు మోసపోవుదురు. ఇప్పుడు ప్రజలు మోసపోవుదురు.” భవిష్యవాణి పూర్తి అయినందున ప్రజలు హ॥జ్రత్ మిర్జా గారిని విశ్వసించి దుర్మార్గము కాదు, సన్మార్గము పొందుతురని అతడు భావించలేదు. గత పుస్తకములలో వ్రాసియున్న చిహ్నాములన్నియు పూర్తి అయినవని క్రైస్తవులు విశ్వసించేవారు. కాని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటనను విని ఇప్పుడు అనుకోకుండా ఒక అసత్యుడు ప్రకటన చేసెనని వారనేవారు. ముస్లిములు కూడ అలాగే అంటున్నారు. చిహ్నాములన్ని పూర్తి అయినవి. కాని దైవికముగా ఒక అసత్యుడు ప్రకటన చేసెను. విచిత్రమేమనగా ఇటువంటి దైవికము అసత్యునికే లభించునా సత్యునికి లభించదా! అసత్యులను బలపరచుచు సహాయములు వెలువడును, కాని నేడు సత్యుని పక్షమున ఏమి జరగడం లేదు.

హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్షమాపణ, మన్నించు విషయమును తెలుపుచు ఒక చోట ఇట్లనిరి. ఒక సారి వారి కొందరు వ్యతిరేకులు పట్టుబడిరి. మిర్జా గారి తరపున మాధ్యస్థము రాదంటేనే నేను వాజ్యము నడిపిస్తాను, మిర్జా గారు తర్వాత వారిని క్షమించినచో అనవసరముగా నేనెందుకు వారిని బంధించవలెనని న్యాయమూర్తి అనెను. ఇప్పుడు వారికి తప్పక శిక్ష పడవలెనని ఇతర మిత్రులనిరి. ఇప్పుడు తప్పక శిక్ష పడునని నేరస్తులు భావించినప్పుడు వచ్చి హ॥జ్రత్ గారితో క్షమాపణ కోరిరి. పని చేసే వారిని పిలిచి వీరిని క్షమించమని హ॥జ్రత్ గారనిరి. నేను చెప్పిన విషయమే మరల జరిగెనని న్యాయమూర్తి అనెను. ఈ సంఘటనలను విని కేవలం ఆనందించకూడదు, వాటిని ఆచరించవలెను కూడ. క్షమించు, మన్నించు వైపు చాలా శ్రద్ధ అవసరము గలదు.

ప్రతి వ్యక్తి తన మత విశిష్టతలను వివరించుటకు సమావేశములు నిర్వహించవలెనని హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ వ్యతిరేకులకు పిలుపునిచ్చిరి. నేను అవతార పురుషున్ని అయినందున ఇతరులందరు తమ తమ మత ప్రచారాన్ని నిలిపివేయాలని వారనలేదు. ప్రచారము చేయు హక్కు నాకున్నట్లు ఇతరులకు కూడ యున్నదని వారికి తెలుసు. అందుకు మీరు మీ విషయమును, నేను నా విషయమును ప్రవేశపెట్టెదను. ఈ పద్ధతిని అవలంభించనంత వరకు శాంతి ఏర్పడదు, హక్కు లభించదు. తనను తాను సత్యముపై వున్నట్లు నేడు ప్రపంచములో ఎవరు భావించరు. అభిప్రాయములలో విభేదము ఏర్పడినప్పుడు వ్యక్తపరచే అవాకశము కూడ లభించవలెను. ఈ విషయమును పాకిస్తాన్ లేదా అరబ్ దేశములు అర్థము చేసుకున్నచో విస్తృత ప్రచార

ద్వారములు తెరుచుకొనును. ఎవరు సత్యముపై నున్నారో ఎవరు అసత్యముపై నున్నారో స్వయముగా వారికి తెలియును.

రాణికి సందేశమందించుట గురించి వారిట్లనిరి. గత కాలములో తమ రాజుకు సందేశమందించుటకు ఎవరు సాహసించేవారు కాదు. ఇది ఎంతో అవమానము, అగౌరవముగా భావించబడేది. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మహారాణికి ఒక ఉత్తరము వ్రాసి ఇస్లాం వైపు ఆహ్వానించిరి. ఇస్లాం స్వీకరించినచో మీకు మేలు జరగునని కూడ వారు సూచించిరి. ఇది విని వారు అసంతృప్తిని వ్యక్తపరచలేదు. ఉత్తరమునకు సమాధానమిచ్చుచు ఇట్లు కృతజ్ఞతలు తెలిపిరి. మీ ఉత్తరము మాకందినది. చదివి ఆనందము కలిగినది. నేడు (ఏజెంట్) ప్రతినిధి అని ఆరోపించే వారు నేడు కూడ ఆ నాయకులకు ఇస్లాం సందేశమందించలేరు.

నేటికి చాలా సంవత్సరముల క్రితం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హయాంలో ఒక సారి ఒక టర్కి ప్రతినిధి ఖాదియాన్‌కు వచ్చెను. టర్కీ ప్రభుత్వమును ధృడపరచుటకు అతడు ముస్లిముల నుండి చాలా చందా ప్రోగు చేసెను. అతడు అహ్మదియ్య జమాఅత్ విషయము విని ఖాదియాన్ కూడ వచ్చెను. అతని పేరు హుసేన్ కామి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అతడు సంభాషించెను. ఇక్కడి నుండి నాకు అధిక సహాయము అందునని అతడు భావించెను. ఒక అథితిని గౌవరించే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతనికి గౌరవమిచ్చిరి. ధార్మిక సంభాషణ కూడ జరిగెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రభుత్వము నుండి మీరు అధిక వేతనములు పొందుచు మోసము చేయుచున్నారు. మీరు ధర్మబద్ధత, పవిత్రతో పనిచేయుచు ఇస్లాం ప్రభుత్వమును ధృడపరచవలెనని అతనికి కొన్ని ఉపదేశములు చేసిరి. చాలా కోపముతో అతడు ఇక్కడి నుండి వెళ్లిపోయెను. ఇస్లాం ప్రభుత్వమును వీరు కించపరిచినారని అతడు అనడం మొదలు పెట్టెను. హర్మైన్ షరీఫైన్‌ను రక్షించుచున్న టర్కీ ప్రభుత్వమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కించపరిచినారని మౌల్వీలు అల్లరి చేయడం ప్రారంభించిరి. ఈ అల్లరి అధికమైనప్పుడు టర్కి ప్రభుత్వము మక్కా, మదీనాను రక్షించుచున్నదని మీరంటున్నారు, మక్కా, మదీనాను రక్షించుటకు టర్కి ప్రభుత్వ స్థాయి ఎంత, మక్కా, మదీనా స్వయముగా టర్కి ప్రభుత్వమును రక్షించుచున్నాయని నా అభిప్రాయమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనిరి.

మరల వారిట్లనిరి. మక్కా ముఅజ్జమా, మదీనా గౌరవము వారి హృదయములో ఇంతగా యున్న వ్యక్తిని విశ్వసించేవారి గురించి ఖానా కాబాను ధ్వంసం చేసినచో అనందింతురని ఎలా అనగలరు. వాస్తవానికి మక్కా, మదీనాను ఒక ప్రభుత్వము నిజముగా రక్షించుచున్నదని కూడ మేము అంగీకరించలేము. ఆకాశము నుండి అల్లాహ్ మక్కా, మదీనాను రక్షించుచున్నాడని మేము భావింతుము. ఒక మానవుడు దాని వైపు కన్ను లేపి కూడ చూడలేదు. బాహ్యముగా ఒక శత్రువు పుణ్యక్షేత్రములపై దాడి చేసినచో మానవ హస్తము ద్వారా రక్షించవలసి రావచ్చును. ఒక వేళ ఇటువంటి సందర్భము ఏర్పడి, మానవ హస్తము రక్షణ కొరకు వేయవలసి వచ్చినచో అహ్మదియ్య జమాఅత్ ఏ విధముగా అందరి కంటే ఎక్కువ త్యాగము చేయునో ప్రపంచము చూడును. మేము ఈ క్షేత్రములను అతి పవిత్రముగా భావింతుము. అల్లాహ్ వైభవ ప్రత్యక్ష స్థలములుగా మేము వాటిని భావింతుము. మా అతి ప్రియమైన వస్తువులను వాటి రక్షణ కొరకు త్యాగము చేయుటను ఇహ,పరలోక అనుగ్రహముగా భావింతుము. ఒక వ్యక్తి వంకర చూపుతో ఒక్క సారి మక్కా వైపు చూసినా అతన్ని అల్లాహ్ అంధుడిగా చేయునని మేము విశ్వసింతుము. మానవులతో ఎప్పుడైనా అల్లాహ్ ఈ పనిని తీసుకొన్నచో ఆ వంకర చూపు చూచిన వాడి

నేత్రమును పగులగొట్టుటకు ముందుకు వెళ్లే హస్తములలో అల్లాహ్ కృపానుసారము అన్నింటికంటే ముందు మా హస్తములుండును. అల్లాహ్ కృపానుసారము నేడు కూడ పుణ్యక్షేత్రముల గురించి ప్రతి అహ్మదీయుని హృదయములో ఇటువంటి భావాలే గలవు. సదా వుండును. ఇన్షాఅల్లాహ్ తాలా. అల్లాహ్ సదా మన విశ్వాసము, నమ్మకమును పెంచుగాక! త్యాగము చేయువారిలో ముందు వరుసలో మమ్ము నిలుపుగాక!

24 ఫిబ్రవరి 2015 తేదీన సమీర్ బహుతా గారు మృతి చెందినారని హుజూర్ తెలిపిరి. اناللهواناالیہراجعون۔ వారి బైఅత్ విషయము హజ్రత్ ఖలీఫా రాబె (రహ్మ) గారికి తెలిపినప్పుడు వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవవాణి ينصرك رجال نوحى اليهم من السماء కి ప్రతి రూపమని అనిరి. అల్లాహ్ కృపానుసారము వారు దీనిని నిరూపించిరి కూడ. గౌ॥ ఛౌధ్రి బషీర్ అహ్మద్ తండ్రి ఛౌధ్రి ఇబ్రాహీమ్ గారు ఆఫ్ షేఖుపూర గారి మరణ వార్త కూడ హుజూర్ తెలిపిరి. హుజూర్ వారిరువురి సంఘటనలను వివరముగా ప్రస్తావించిరి. అల్లాహ్ మృతుల స్థాయిలను పెంచుగాక! (ఆమీన్) నమాజుల తర్వాత హుజూర్ వీరిరువురి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చేయించిరి.

✡ ✡ ✡

*Translated By : Hafiz Syed Rasool Niyaz, For : Telugu Desk*

From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab